క్లుప్తంగా

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక


కిరణ్‌తో ఫిజికల్ డైరెక్టర్లు

బోనకల్: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మహాత్మాజ్యోతీబాఫూలే గురుకుల పాఠశాల విద్యార్థి సాయికిరణ్ ఎంపికయ్యాడు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన పోటీల్లో కిరణ్ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ సుష్మ తెలిపారు. ఈ మేరకు ఫిజికల్ డైరెక్టర్లు జి.రవి, పి.వెంకటేశ్వర్లులతో పాటు కళాశాల అధ్యాపకులు తదితరులు అభినందించారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శుల నియామకం


వీరంరాజు


సురేందర్ రెడ్డి


బండారు నరేష్

వేంసూరు: మండలంలోని మర్లపాడుకు చెందిన భాస్కర్ల వీరంరాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా, వెంకటపురం గ్రామానికి చెందిన పాలా నాగ సురేంద్రరెడ్డి జిల్లా కార్య కార్యదర్శులుగా నియమించారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఉత్తర్వులు అందజేశారు.

కొణిజర్ల: బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా కొణిజర్లకు చెందిన అడ్వకేట్ బండారు నరేష్‌బాబు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ... జిల్లాలో పార్టీని బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపునకు తన వంతు కృషి చేస్తానన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

చింతకాని: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామం వద్ద ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తిమ్మినేనిపాలెం మున్నేరు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరేందర్ తెలిపారు.

పీఎంజీఎస్‌వై చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న రవికుమార్

కొణిజర్ల: మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన ఇసుకల కృష్ణవేణి ఇటీవల మృతిచెందగా ఆమె తనికెళ్లలోని గ్రామీణ వికాస్ బ్యాంకులో పీఎం జీవన జ్యోతి బీమా పాలసీ తీసుకోవడంతో ఆమె భర్త రమేష్‌కు మంగళవారం రూ.2 లక్షల బీమా చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవికుమార్, బ్యాంకు మిత్ర వైష్ణవి, నాగమణి, యాసా శివరామకృష్ణ, గోపోజు మధు, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై నేడు శిక్షణ

వైరా: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై పీఓ, ఏపీఓలకు వైరాలోని రైతువేదికలో నేడు (మంగళవారం) ఉదయం 9 నుంచి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సక్రియ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకునే సిబ్బంది, ఎన్నికల డ్యూటీ ఆర్డర్స్ జత చేస్తూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎన్నికల విధుల నుండి ఎవరికీ మినహాయింపు లేదని హాజరుకాకపోతే వారిపై చర్యలు తీసుకుంటామని, సకాలంలో హాజరుకావాలని కోరారు.

సన్మానం..

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థిని గుమ్మడి రాజుల శ్రీలేఖ ఇటీవల ఉస్మానియా వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడంతో మంగళవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విజయ్‌చందర్, ఎంపీడీఓ బి.సురేందర్, ఎంఈవో బి.మురళిమోహన్‌రావు, హెచ్ఎం జీవీఎన్ రాజు సత్కరించారు. పేదరికంలో జన్మించి సీటు పొందడంపై శ్రీలేఖను అభినందించారు.


శ్రీలేఖను సత్కరిస్తున్న మండలాధికారులు

బడి.. సేద్యపు మడి..

ఆహ్లాదకరంగా రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్ పెరటితోట

- ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్న విద్యార్థులు
- మధ్యాహ్న భోజనంలో ఉపయోగిస్తూ పౌష్టికాహారం అందించే దిశగా
- ఫెన్సింగ్‌తో ప్రత్యేక రక్షణ


పెరటితోట సంరక్షణలో విద్యార్థినులు

వైరారూరల్: పాఠశాలల్లో విద్యార్థులు సహజంగా చదువులు, క్రీడలపై ఆసక్తి కనబరుస్తారు. కానీ మండలంలోని రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో పలు రకాల ఆకుకూరలు, కూరగాయలు పండిస్తూ సేద్యం మీద మక్కువ చూపుతున్నారు. ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతో ఆకు, కాయగూరలు పండిస్తుండడంతో పెరటి తోట పచ్చని ఆకుకూరలతో కళకళలాడుతుంది. వీటి సంరక్షణ కోసం ఉపాధ్యాయులు కిచెన్‌గార్డెన్ చుట్టూ ఫెన్సింగ్ వైర్లతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒక్కో రోజు ఒక్కో తరగతి నుండి పెరటితోట పోషణ, సంరక్షణ బాధ్యతలు చూసుకుంటున్నారు.

ఉపాధ్యాయుల సహకారం..

ఇక్కడ హెచ్ఎంగా పనిచేస్తున్న వైరా ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, కిరణ్‌కుమార్, వేదన, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సుధాకర్ పెరటి తోటపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. అలాగే, ఏపీపీసీ చైర్మన్ ఆకుల తులసి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఖాళీ సమయాల్లో విద్యార్థులతో కలిసి తోటలో కలుపు తీయడమే కాక సేంద్రియ ఎరువులను వేస్తూ సహకరిస్తున్నారు.

పీఎంశ్రీ పథకానికీ ఎంపిక..

రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్‌లో మొత్తం సుమారు 220 విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారు. మూడేళ్లుగా ఈ హైస్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. గతేడాది కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ పథకం కింద రెబ్బవరం హైస్కూల్ ఎంపికైంది. దీంతో విద్యార్థుల సంఖ్య తగ్గకుండా హాజరుశాతం పెరుగుతుంది.

మధ్యాహ్న భోజనానికి..



పాఠశాలలోని పెరటితోటలో ఆకుకూరలు, కూరగాయలను సాగు చేస్తున్నాం. రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులను తయారు చేసి వేస్తున్నాం. మూడు రోజులకు ఒకసారి ఆకు, కాయకూరలను కోసం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం వాడుతున్నాం. వీటి వలన విద్యార్థులకు అధిక ప్రోటీన్లు, విటమిన్లు అంది ఆరోగ్యవంతంగా ఉంటారు.

– కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎంఈఓ, వైరా

ఏడు కుంటల స్థలంలో..


పాఠశాల ఆవరణలోని పెరటితోట

పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి సుమారు 7 కుంటల స్థలంలో పెరటితోటను సిద్ధం చేశారు. దాని చుట్టూ పెన్సింగ్ వైర్లతో జాలీ ఏర్పాటు చేసి వివిధ రకాల ఆకు, కాయగూరలు పండిస్తున్నారు. ఈ పెరటి తోటలో బెండ, గోరు చిక్కుడు, దోశకాయ, గుమ్మడికాయ, టామాటో, కాకర, దొండకాయ, గోంగూరు, బచ్చలకూర, తోటకూర, చుక్కకూర, పాలకూర, కరివేపాకుతో తదితర వాటిని సాగు చేస్తున్నారు. వీటికి ఎలాంటి క్రిమిసంహారక రసాయన ఎరువులు వాడకుండా సహజ సిద్ధంగా తయారు చేసిన సేంద్రీయ ఎరువులను ఉపయోగిస్తున్నారు. అలాగే ఈ పెరటి తోట నుంచే విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి వినియోగిస్తున్నారు. ఎలాంటి రసాయనిక ఎరువులు వాడని వాటితో వంటలు చేయడంతో విద్యార్థులకు పౌష్టికాహారం అంది ఆరోగ్యాన్ని చేకూరుతుంది.


కూరగాయలు కోస్తున్న ఉపాధ్యాయులు

సీజేఐపై దాడి అనాగరిక చర్య


నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల బాధ్యులు

సత్తుపల్లి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై దాడిని ఖండిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సత్తుపల్లి అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. దాడికి యత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్‌ను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల బాధ్యులు సత్యనారాయణరెడ్డి, మోరంపూడి పాండు, కొలికపోగు సర్వేశ్వరరావు, రావుల రాజబాబు, అర్జున్, రాము, శరత్, సుశీల, పద్మ పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థకు కళంకం..

సుప్రీంకోర్టులో గౌరవ సీజేఐ దాడి ఘటనతో దేశ ఔన్నత్యం బజారున పడిందని, ఇది న్యాయ వ్యవస్థకు కళంకమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు న్యాయవాది, జిల్లా కోర్టు మాజీ సీఏఓ బోయినపల్లి రవి అన్నారు. ఈ మేరకు దాడిని ఖండించారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

మధిర: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్.గవాయ్‌పై జరిగిన దాడిని మధిర బార్ అసోసియేషన్ ఖండిస్తూ న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ దాడి ఒక వ్యక్తిపై మాత్రమే కాదని, న్యాయవ్యవస్థ, న్యాయపాలనపై దాడి చేసినట్లేనని మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజడ్ల పుల్లారావు అన్నారు. ఈ ఘటనపై నిరసనగా, న్యాయవ్యవస్థతో ఐకమత్యాన్ని ప్రకటించడానికి బార్ అసోసియేషన్ సభ్యులు విధులను బహిష్కరించినట్లు తెలిపారు. నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు.

నిరుపేద విద్యార్థినికి చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న డాక్టర్ జయశ్రీ

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెంకు చెందిన పేద విద్యార్థిని గొడ్ల సంధ్యారాణి ఎంబీబీఎస్ సీటు సాధించగా ఫీజు చెల్లించే స్తోమత లేకపోవడంతో భద్రాద్రి కొత్తగూడెం అమృత హాస్పటల్ డాక్టర్ జయశ్రీ మంగళవారం రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ.. బాగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తేవాలని, పేదలకు వైద్య పరంగా సేవలు అందించాలన్నారు.

ఘనంగా జపమాల మాత ఉత్సవం


దివ్యబలి పూజ సమర్పిస్తున్న చర్చి ఫాదర్లు

వైరా: వైరాలోని ఆర్సీఎం చర్చి సమీపంలో జపమాల మాత ఉత్సవాన్ని మంగళవారం చర్చి ఫాదర్ మాదాను రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాన్ బోస్కో ప్రిన్సిపాల్ ఫాదర్ ప్రదీప్‌రెడ్డి దివ్యబలి పూజను సమర్పించి ప్రత్యేక గీతాలాపన, బైబిల్ పట్టనాలు, జపమాల మాత ప్రత్యేకతను వివరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్లు రాజేష్, రాజీవ్, సుందర్, వినోద్, డేవిడ్, రమేష్, బ్రదర్ డేవిడ్ సంఘస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవద్దు

కొణిజర్ల: ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలతో ఆడుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లు కరువుభత్యం, వేతన సవరణను తక్షణమే అమలు చేయాలని ఎస్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కరామత్ అలీ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెండో వేతన సవరణ జరగాల్సి ఉండగా నేటికీ అమలు కాలేదన్నారు.

ఆర్థికసాయం


నగదు అందిస్తున్న గౌసుద్దీన్

కారేపల్లి: సింగరేణి(కారేపల్లి) టీచర్స్ కాలనీకి చెందిన కనకరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగాఆయన కుటుంబానికి జామే మసీదు మాజీ అధ్యక్షుడు షేక్ గౌసుద్దీన్ మంగళవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. రవీందర్, అబ్దుల్ వాహెద్, ఆజామ్, ముస్తాక్, ఆనందరావు, సతీష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అనారోగ్యంతో పూజారి మృతి


ఈశ్వరశాస్త్రి (ఫైల్)

కారేపల్లి: కారేపల్లికి చెందిన వేదపండితుడు, సాయిబాబా అయ్యగారిగా పేరున్న గోదావరి ఈశ్వరశాస్త్రి(55) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. కారేపల్లిలోని సాయిబాబా, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాలు, లింగం బంజరలోని శివాలయంలో అర్చకత్వం నిర్వహిస్తున్న ఆయన కుమారుడు సాయిశర్మ ఏడాది క్రితం మృతి చెందినప్పటి నుంచి మనోవేదనకు గురవుతున్నారు. ఆపై గుండె సంబంధిత సమస్యలు ఎదురు కావడంతో ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడే పరిస్థితి విషమించగా మంగళవారం మృతి చెందారు. ఈశ్వరశాస్త్రికి భార్య, ఓ కుమార్తె ఉన్నారు.

నివాళి


నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడు రోడ్‌కు చెందిన చీకటి ధర్మయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, వెంకటేశ్వరరావు, చీకటి రామారావు పాల్గొన్నారు.

తల్లాడ: పేద ప్రజల కోసం పని చేసి ప్రజా హృదయాల్లో చిరస్థాయిగా దొడ్డా కృష్ణయ్య నిలిచిపోయారని సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి అన్నారు. దొడ్డా కృష్ణయ్య వర్ధంతి సందర్భంగా సీపీఎం మండలకేంద్రంలోని కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, గుంటుపల్లి వెంకటయ్య, దగ్గుల నారాయణరెడ్డి, పులి వెంకటనరసయ్య, అమర్లపూడి భవాని, భూమా శ్రీను ఉన్నారు.

కుమురం భీంకు..


నివాళులర్పిస్తున్న నాయకులు

పెనుబల్లి: గిరిజనుల ఆరాధ్యదైవం కుమురం భీం వర్ధంతి సందర్భంగా మండలకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కాక వెంకటేశ్వర్లు, తెల్లం సురేష్, పద్దం తిరుపతిరావు, శ్రీను, నాగేశ్వరరావు, రాజారావు, శివ, ప్రసాద్, రామారావు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి


వినతిపత్రం అందజేస్తున్న భోజన కార్మికులు

వేంసూరు: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు ఎన్నికల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవాధ్యక్షుడు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండల వనరుల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎంఈఓ ఆఫీస్ సబార్డినేటర్‌కు వినతిపత్రం అందించారు. కార్మికులు మెట్టపల్లి సత్యవతి, ఎస్కె.రంజాన్ వెంకటేశ్వరరావు, సీతామహాలక్ష్మీ, వెంకమ్మ, రాగిణి, పార్వతి పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి


మార్కెట్ యార్డ్‌లో పత్తి పరిశీలిస్తున్న నాయకులు

ఏన్కూరు: సీసీఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఏన్కూరులోని వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లను ఆయన గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతెబోయిన నాగేశ్వరరావు ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీసీఐ పత్తి కొనుగోళ్ల నిబంధనల్లో మార్పులు తీసుకురావడంతో జిన్నింగ్ మిల్లుల యజమానులు సీసీఐ సెంటర్లకు కూడా అనుమతి ఇవ్వడం లేదన్నారు. దెబ్బతిన్న పత్తి చేలను సర్వే చేసి ఎకరానికి రూ.30 వేల పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండా సత్యనారాయణరెడ్డి, భూక్యా లక్ష్మా, ఇటికాల లెనిన్, తాళ్లూరి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి


తల్లాడ: మాట్లాడుతున్న సండ్ర వెంకటవీరయ్య


చింతకాని: మాట్లాడుతున్న కమల్‌రాజ్

తల్లాడ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మండలంలోని అన్నారుగూడెం మహాలక్ష్మీ కల్యాణ మండపంలో మంగళవారం పార్టీ మండలాధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి మెజార్టీ స్థానాల్లో గెలుపొందేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రేజర్ల గ్రామంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరినట్లు ప్రకటించారు. అంతకుముందు దొడ్డా కృష్ణయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, మండల కార్యదర్శి డి.వెంకట్‌లాల్, దాసురావు, వజ్రాల రామిరెడ్డి, రుద్రాక్ష బ్రహ్మం, ఆదూరి వెంకటేశ్వర్‌రావు, జీవీఆర్, కోసూర వెంకట నరసింహారావు, జె.కిరణ్‌బాబు, చలపతిరావు, శ్రీనువాసరావు, ముివ్వా మురళి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి

చింతకాని: స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయనున్న బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై వైఫల్యం చెందిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఎన్నికల నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట్రామయ్య, నాయకులు గురిజాల హనుమంతురావు, మంకెన రమేష్, పొనుగోటి రత్నాకర్, గద్దం శ్రీను, తాతా ప్రసాద్, కన్నెబోయిన కుటుంబరావు, పిన్నెల్లి శ్రీనివాస్, సామినేని అప్పారావు, చాట్ల సురేష్, కోపూరి నవీన్, కొండలరావు, బండి రామారావు, షేక్ షిలార్ సాహెబ్, బొగ్గారపు రాంబాబు, రంగారావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

వరి పొలాలు పరిశీలన


వరి పొలాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ముదిగొండ: మండలపరిధిలోని వల్లాపురంలో వరి పొలాలను వైరా శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. వరిపొలాల్లో వివిధ రకాల తెగుళ్లను శాస్త్రవేత్తలు గుర్తించి వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సరిత, శాస్త్రవేత్తలు సుచరితాదేవి, చైతన్య, పావని, పనిశ్రీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుంటే కఠిన చర్యలు


మాట్లాడుతున్న ఎస్సై రామారావు

వైరారూరల్: వాహనాలకు నంబర్‌ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని, నంబర్‌ప్లేట్లు లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఎస్సై పుష్పాల రామారావు సూచించారు. సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నంబర్‌ప్లేట్లపై పేర్లు రాయడం నిబంధనల ప్రకారం చట్ట విరుద్ధమన్నారు. వాహనానికి మించిన సైలెన్సర్లు పెట్టి శబ్దాలు చేయొద్దని సూచించారు. వాహనాలకు సంబధించిన పత్రాలు ఉండాలన్నారు. సైలెన్సర్ శబ్దాలతో ఇబ్బంది పెడుతున్న వారి వివరాలను పోలీసులకు ఇవ్వాలన్నారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు

ప్రజల తరుఫున నిత్యం పోరాటం

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై నిత్యం ప్రజల తరుపున పోరాడుతున్నామని, సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఎం అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు మండలంలోని తాళ్లమడ గ్రామంలో మంగళవారం నాయకులు బాల బుచ్చయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాజారి శ్రీనివాస్ మాట్లాడుతూ... నిరంతరం ప్రజలు, రైతుల కోసం కార్మికుల పట్ల జాతీయ గ్రామీణ ఉపాధిహామీ హక్కులకు పోరాడుతున్న సీపీఎం అభ్యర్థులను గెలిపించాలన్నారు. ప్రజలకు నిరంతరం ప్రజా సేవ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఐనంపూడి సనందరావు, కావూరి వెంకటేశ్వరరావు, సాధు, పున్నయ్య, కొలికపోగు జగపతిరావు, కోర్స వెంకమ్మ, మంచాల కన్నయ్య, బొప్పన వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట భక్తాంజనేయస్వామి, వేంసూరురోడ్ శ్రీ మెట్టాంజనేయ స్వామి ఆలయాల్లో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో చింతాడ దాశరథి, సూర్యకుమారి, కృష్ణారెడ్డి, శ్రీరాం, మనస్వి, వంశీకృష్ణ, శిరీష, ఆలయ కమిటీ నిర్వాహకులు సాధు శివ, మల్లూరు అంకమరాజు, సురేష్ పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని రాజవీర టవర్స్‌లో మంగళవారం చిత్తలూరి వీరమ్మ జ్ఞాపకార్థం పేదలు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. రావి నాగేశ్వరరావు, ప్రసాద్, కరుణాకర్, తంబి, సాయిరాం, ఉప్పు శ్రీనివాసరావు, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, సూర్యనారాయణ, భాస్కర్‌రావు, అబ్రహం పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భావితరాలకు వాల్మీకి గొప్పతనాన్ని వివరించడం కోసం జయంతి ఉత్సవాన్ని జరుపుకోవాలని పలువురు సూచించారు.

– సాక్షినెట్‌వర్క్


సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపాలిటీలో..


మధిర: మున్సిపల్ కార్యాలయంలో..


సత్తుపల్లిరూరల్: గంగారం 15వ బెటాలియన్‌లో..


కొణిజర్ల: గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో..


ముదిగొండ: తహసీల్దార్ కార్యాలయంలో